# లోయల్లో నదీ పాయల్లో...

అందాల ప్రకృతి ఆనంద భైరవి రాగంలో పాటందుకున్న అనుభూతి కలుగుతుంది ఆ ప్రదేశాన్ని చూస్తుంటే! వసంతానికి ఆహ్వానం పలుకుతూ విభిన్న రంగుల్లో కనువిందు చేసే నిండైన వృక్ష సంపదతో అలరారే పర్వతాలు, వాటిని చీల్చుకుంటూ ఒంపులు తిరిగి ప్రవహించే నదీపాయ, మనసునూ తాకేంతటి హాయిగా వీచే చల్లటి గాలులు... ఈ చోటు ప్రత్యేకతలు. అమెరికా దేశంలోని 'డెలవేర్ వాటర్ గ్యాప్' ఈ రమణీయ దృశ్యానికి వేదికగా నిలుస్తున్నది. అక్కడి న్యూజెర్సీ పెన్సిల్వేనియా రాష్ట్రాల సరిహద్దులో నెలకొన్న ఈ చోటు 50 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడిందట.

